

పాఠకులకు, పాత్రికేయులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు అక్షరం దీపావళి శుభాకాంక్షలు

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం, 12 నవంబర్ 2023 పేజీలు : 10



## కేసీఆర్ నీ అవినీతి చాలు.. | ఇక ఇంటికి వెళ్లు

- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల కోసమే పరిపాలన
- దుర్గం చిన్నయ్య,బాల్కసుమన్,నడిపెల్లి దివాకర్రావులను చిత్తుగా ఓడించాలి
- బెల్లంపల్లి అభ్యర్థి వినోద్,చెన్నూరు అభ్యర్థి వివేక్,మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్ సాగర్రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- అధికారంలో రాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసు కేసులను ఎత్తివేస్తాం
- బెల్లంపల్లిలో భారీఎత్తున కాంగ్రెస్ ఎన్నికల బహిరంగ ప్రచార సభ
- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రసంగం



**మంచిర్యాలబ్యూరో /అక్షరం న్యూస్:** సీఎం కేసీఆర్ నువ్వు చేసిన అవినీతి,మోసం ఇక చాలు ప్రజలు నీకు బాయ్ బాయ్..చెబుతున్నారు నీవు ఇక ఇంటికి వెళ్ళొచ్చని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బహిరంగ ప్రచార సభ పెద్దఎత్తున నిర్వహించారు.ఆ సభకు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరైనారు.ఆ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి అభ్యర్థి గడ్డం వినోద్ వెంకటస్వామి,చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి,డిసిసి మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు సురేఖ,

మిగతా2 లో..



ఓటర్ల స్వేచ్ఛకు భరోసా కల్పించడానికి

## పోలీసుల కవాతు

- జెండా ఊపి ప్రారంభించిన కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు

**కరీంనగర్, తిమ్మాపూర్ (అక్షరం న్యూస్):** శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు తెలిపారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలో రాజీవ్ రహదారి నుండి బొద్రాయి వరకు సాయుధబలగాలు కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు.

2లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని శివనగర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ చం ద్రమెహన్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు తేమశా తాన్ని పరిశీలిస్తూ ధాన్యంతూకం చేయాల నితూకం చేసిన ధాన్యం బస్తాలను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని సెంటర్ నిర్వా హకులను సూచించారు కొనుగోలు కేంద్రా లలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలులో ఎలాంటి జాప్యం తలెత్తకుం డా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించా రు రైతులుదళారులను నమ్మి పొసపోవద్ద ని తెలిపారు సంబంధిత వ్యవసాయ అధి కారులు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ

మిగతా2 లో..



సీఎం కేసీఆర్ ద్వారానే

## సకల వర్గాలకు న్యాయం

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** దేశానికే ఆదర్శంగా సిఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు నిలుస్తున్నయని బీ.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ది చేకూరేలా ఉందని రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే కోరుకంటి సమక్షంలో గత ఎన్నికల్లో పాలకుర్తి జడ్పీటీసి అభ్యర్థి గా పోటీ చేసిన ఫాతిమా బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.అధే విధంగా రామగుండం బి.జే.పి బి.సి మ్హెర్చ అధ్యక్షుడు చుక్కల రాములు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి,వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.మన బతుకులు బీఆర్ఎస్ పార్టీతోనే

మిగతా2 లో..

- రామగుండంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



## వైరా బస్టాండ్‌లో 15 కేజీల గంజాయి పట్టివేత



- సుమారు 15 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు..
- ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన శివ, అఖిల్ అనే ఇద్దరు యువకులు అదుపులో తీసుకున్న పోలీసులు..

**ఖమ్మం/వైరా (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులో అక్రమంగా తరలిస్తున్న రెండు లక్షల విలువైన 15 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్

# కేసీఆర్ నీ అవినీతి చాలు.. ఇక ఇంటికి వెళ్లు

(మొదటి పేజీ తరువాయి)



మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలతో కలిసి ఆ సభ వేదికపై ఆయన ప్రసంగించారు.ఆ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీకి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాకు చేసిన గొప్ప సేవలపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు.ఆ తరుణంలో కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత వెంకటస్వామి కొడుకులైన గడ్డం వివేక్,వినోద్ లపై ఉందని చాలాసార్లు ఆ ఇద్దరికీ చెప్పినట్లు తెలిపారు.దాంతో ఆ ఇద్దరు అన్నదమ్ములతో బెల్లంపల్లి నుంచి వినోద్ చెన్నూరు నుంచి వివేక్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలబెట్టినట్లు ప్రకటించారు.కెసిఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన అవకతవకలు ఆ బ్రిడ్జి పిల్లర్లు కుంగిన విషయంపై తీవ్రంగా ధ్వజమెత్తారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని ఎన్నికలలో గెలిపించాలని దాంతో ప్రజలందరికీ కూడా ఆ పార్టీ గ్యారంటీ పథకాలతో చాలా మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ సూచనలతో రాహుల్ గాంధీ నాయకత్వంలో పకడ్బందీగా పొందుపరిచినట్లు పేర్కొన్నారు.దాంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలందరికీ కూడా ప్రతి సంవత్సరమంతా కూడా తీపికరమైన లాభదాయకంగా ఉండే ఏలాంటి సమస్యలు లేకుండా విధంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని వివరించారు.అంతేకాకుండా 24 గంటలు ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్,రైతులు,ఇంటి ఆడపడుచులు,వృద్ధులకు వివిధ పథకాలతో పెంచిన పెన్షన్లు,యువకులు నిరుద్యోగుకు ఉద్యోగాలు,ప్రతి ఉద్యోగికి ఒకటో తారీకు వేతనాలు,పేద దళిత నేతకాని అన్ని కుల సంఘాల ప్రజలకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తుందని వ్యాఖ్యానించారు.మంచిర్యాల జిల్లాలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య బాల్క సుమన్ దివాకర్ రావు లను ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని వాళ్ల యొక్క అరాచకం కమిషన్ల దోపిడీ భూ కబ్జాలు మహిళలకు వాళ్ల ద్వారా ఏర్పడుతున్న అనేక కష్టాలు ఇబ్బందులు,సింగరేణిలో వాళ్ల ద్వారా పెరిగిన సమస్యలు వాటన్నిటిని గుర్తు చేసుకుంటూ ఈ దఫా జరిగే ఎన్నికలలో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆ పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని వెల్లడించారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ కుట్రల వల్ల సింగరేణి బొగ్గు సంస్థలో లక్ష 30 వేలకు పైగా ఉన్న ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గిందని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సింగరేణి సంస్థ రక్షణ కోసం చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చిన దృష్ట్యా అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అతిత్వరలో జరిగే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ యొక్క చేతి గుర్తుకు ఓటు వేసి బెల్లంపల్లిలో గడ్డం వినోద్ చెన్నూరులో గడ్డం వివేక్ మంచిర్యాలలో కే ప్రేమ్సాగర్ రావు కు జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో నివసిస్తున్న ప్రజలు యొక్క అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

**- విమర్శకు ప్రతి విమర్శ...!**

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 11 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజవర్గంలో రాజకీయం వేడెక్కుతోంది. ఓట్ల పండుగలో భాగంగా అధికార పార్టీ బి ఆర్ ఎస్, ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ ల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. భీమదేవరపల్లి మండలంలోని రసూల్ పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పొన్నం ప్రభాకర్, బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ పై వ్యక్తిగతంగా విమర్శించడంతో మండలంలో రాజకీయ వేడి రాజుకుంది. బి.ఆర్.ఎస్ నాయకులు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శించుకున్నారు. మళ్లీ ఆ వేడి చల్లారక ముందే.. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ పొన్నం పై ఘాటుగా మండిపడ్డాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో పొన్నం పై జరిగిన పెప్పర్ స్ప్రే దాడి



గూర్చి ప్రస్తావిస్తూ, ఆ దాడి జరిగిన నాటి నుండి పొన్నం ప్రభాకర్ ఏమేమో మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేస్తూ విమర్శించడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సతీష్ కుమార్ మాట్లాడిన మాటలపై పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ తెలంగాణ ఉద్యమంలో తనపై జరిగిన పెప్పర్ స్ప్రే దాడి వల్ల తన మెదడు పనిచేయడం లేదని సతీష్ కుమార్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు . వొడితల సతీష్ కుమార్, పొన్నం ప్రభాకర్ ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకోవడం వలన ఆయా పార్టీల కార్యకర్తలు ఆందోళనలో పడిపోతున్నారు.

# పాలేరు నియోజకవర్గంలో బిఎస్పి జెండా ఎగరేస్తాం

**- అల్లిక...**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 11 అక్షరం న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర యాదవ్ శనివారం పాలేరు విముక్తి యాత్రలో భాగంగా తిరుమలాయ పాలెం మండలంలో చంద్రుతండా, మహమ్మదాపురం, ఇస్లావత్ తండా, కుక్కల తండా,గ్రా మాలలోపర్య టించారు. ఆయాగ్రామాల ప్రజలు కోలాటాలతో,క ళాకారులతో, డప్పు బృందాలతో భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈసందర్భంగాఆయనమాట్లా డుతూ పాలేరు నియోజకవర్గం లో బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగరేస్తామని అన్నారు. బహుజనుల రక్షణ కవచంగా ఉండేందుకు బహుజనుల గొంతును అసెంబ్లీలో వినిపించేందుకు ఏనుగు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు బుర్ర ఉపేందర్, ఉప్పల మంజుల, బచ్చలకూరి బాలరాజు నియోజకవర్గం




నాయకులు ఎన్నబోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బచ్చలకూర శ్రీకాంత్ స్వేరో కిరణ్ గణేష్, మాల్సూర్ ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల స్వేచ్ఛకు భరోసా కల్పించడానికి పోలీసుల కవాతు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి.ఓటర్లు ఓటు అనే ఆయుధాన్ని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలి. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా గ్రామాల ప్రజలు సహకరించాలి.రాజకీయ నాయకులు ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలి.ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.గ్రామాల్లో ఎలాంటి గొడవలు చేసుకోవద్దు.ప్రతి ఒక్కరు తమ గ్రామానికి ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ గ్రామంగా గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేయాలి.గ్రామాల్లో డబ్బు, మద్యం, వస్తువులు పంపిణీ చేసిన, నిలువచేసిన తమకు గానీ, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు గానీ ఫిర్యాదు చేయాలి.చట్టాన్ని ఎవరు తన చేతిలోకి తీసుకోవద్దు.ఫిర్యాదు చేసిన వెంటనే తప్పకుండా స్పందిస్తాము.తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు.గతంలాగే ఈ సారి కూడా కేసులు లేని మండలంగా తిమ్మాపూర్ నిలిచేందుకు ప్రతి వ్యక్తి సహకరించాలి.ఎలాంటి ఇబ్బందులుకు గురి చేసినా ఓటర్లు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలి.ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవచ్చు ఓటర్లతో గాని, కుల సంఘాలతో గాని ప్రమాణాలు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.ఓటర్లను ప్రభావితం చేసే పనులు ఎవరు చేయవద్దు.గ్రామాల్లో వివిధ షీట్లలో ఉన్న వారితోపాటు తరచూ గొడవలకు పాల్పడే వారికి, బాండోవర్ అయిన వారికి ఎసిపి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతినిత్యం పోలీసులు గ్రామాల్లో బందోబస్తు నిర్వహిస్తున్నారని, తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తున్నామని తెలిపారు.రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి కార్యక్రమాలను చేపట్టాలన్న తప్పకుండా ఎన్నికల అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు.ఈ కవాతు కార్యక్రమంలో బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, బీఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్లు వితిన్ సింగ్, అబయ్ సింగ్, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డిలతోపాటు మనకొండూర్ సీఐ రాజ్ కుమార్, రూరల్ సీఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి సీఐ రవీందర్ లు మరియు ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి తో పాటు రురల్ డివిజన్ కు చెందిన ఎస్సైలు నరసింహారావు, రాజేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, తిరుపతి, అభిలాశ్, ఉపేంద్రచారి లతోపాటు పలువురు పోలీసు సిబ్బంది, సాయుధ బలగాల సిబ్బంది, పాల్గొన్నారు.

## వైరా బస్టాండ్‌లో 15 కేజీల గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఛత్తీస్గడ్ కు చెందిన ఇద్దరు యువకులు భద్రాచలం నుంచి ఖమ్మం బస్సులో ప్రయాణిస్తూ మూడు బ్యాగుల్లో గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను ఎక్సైజ్ సిబ్బంది అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఇద్దరు యువకులు చత్తీస్గడ్ కు చెందిన శివ, అఖిల్ గా గుర్తించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీఐ రమ్య రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించా రు జిల్లాలో 301ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించి ఇప్పటివరకు1లక్ష8వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండిసే కరించినట్లు ధాన్యం విలువ సుమారు 200 కోట్లు ఉంటుందని ఇప్పటివరకు10కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చే యడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్ర మంలో ఆయన వెంట డీఎస్ ఓ మల్లికార్జు న్, సిఎస్సీ అభిషేక్, ఇన్ఫోర్మెంట్ డీటీ సురే ష్ సొసైటీ సీఈఓ విశ్వనాథం సిబ్బంది,రై తులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ ద్వారానే సకల వర్గాలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)





మారుతాయని తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని బీ.ఆర్.ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు తెలిపి ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జిమ్మిబాబు గోపు ఐలయ్య యాదవ్, జే.వి.రాజు,కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అవునూర్ గ్రామ దేవాలయల కమిటీ ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/నవంబర్-11(అక్షరం న్యూస్):** ముస్తా బాద్ మండలం ఆవు నూర్ గ్రామంలో దేవాలయల నూతన కమిటీ ఎన్నికను ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు . నూతన దేవాలయాల కమిటీ అధ్యక్షులుగా అవునూర్ సతీష్ చందర్ రావు , ఉపాధ్యక్షులుగా చిన్ని లక్ష్మారెడ్డి. బోయిని చంద్రయ్య. ప్రధాన కార్యదర్శిగా పొన్నాల సత్యం రెడ్డి. కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్, కోశాధికారిగా కటకం శ్రీనివాస్. సలహాదారులుగా దమ్మ ముత్యంరెడ్డి, చిన్ని బాల్ రెడ్డి. కార్యవర్గ సభ్యులుగా, దాసరి విశ్వనాథం .పిట్ల చంద్రయ్య .నక్క దాసరి మధు. చిన్ని అంజిరెడ్డి సిరిసిల్ల దేవరాజ్ .కొత్తకొండ శ్రీనివాస్ కాసారాపు శ్రీకాంత్ .తోట అశోక్. నక్కల సంజీవరెడ్డి. మంత్రి చారి .కనమేనీ శ్రీనివాస్ రెడ్డి .ముస్కం బాలయ్య గౌడ్ ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్రసాయుధ బలగాలతో భారీ కవాతు..!

- ప్రతీ పోలింగ్ కేంద్రం పై ప్రత్యేక దృష్టి.
- శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి.
- శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు
- ఎస్ ఐ మారుతీ



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, నవంబర్ - 11 (అక్షరం న్యూస్):**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లోని లింగంపల్లి, బొల్లారం, హన్మాజిపేట్, మల్లారం, మర్రిపల్లి, నాగయ్య పల్లి పోలింగ్ కేంద్రాలు గల గ్రామాలలో ప్రధాన రహదారుల గుండా కేంద్రసాయుద బలగాల తో వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించడం జరిగింది.ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణం లో తమ ఓటు హక్కు ని వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరు శాంతి యుత వాతావరణం లో ఎన్నికలు జరగటానికి సహకరించాలి అని శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని ఎస్ ఐ మారుతి తెలిపారు. ఈ కవాతు కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, ఏ ఎస్ ఐ లక్ పతి మరియు పోలీస్ సిబ్బంది మరియు కేంద్ర సాయుధ బలగాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చెరికలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 11, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేడ బుడుగ జంగం యూత్ సభ్యులు మాజి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు, వీరందరికి విజయ రమణారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో వానారసి కుమార్,చింతల దాస్,చింతల కుమార్,పనేటి దయాకర్, పనేటి శ్రీకాంత్, మోతే రాజు,పర్వతం దేవయ్య,చింతల జనార్ధన్ తదితరులు ఉన్నారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు మినుపల ప్రకాష్ రావు,అంతటి అన్నయగౌడ్,శ్రీగిరి శ్రీనివాస్,దన్నయక్ దామోదర్, చిలుక సతీష్, పన్నాల రాములు, పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్,కౌన్సిలర్ లు దున్న పోతుల రాజయ్య,చింతల సునీత రాజు,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన రాణి రుద్రమదేవి



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/ నవంబర్11(అక్షరం న్యూస్):** కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమదేవి వీర్నపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి అనంతరం బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ ఈ యొక్క వీర్నపల్లి ఏర్పడి 8 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ఈరోజు వరకు కూడా అధికార పార్టీకి సంబంధించినటువంటి ఎమ్మెల్యే ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి కూడా ఇక్కడ ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలు లేక పూర్తిస్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పరిస్థితి ఉన్నది ఇవాళ వ్యవసాయ కార్యాలయం వేరే కార్యాలయంలోనే ఉంది ఇవాళ పోలీస్ స్టేషన్ ఫారెస్ట్ బిల్లింగ్ లో ఉంది ఇవాళ ఏ ఒక్క కార్యాలయం కావాలన్నా సొంత భవనం నిర్మించినటువంటి పరిస్థితులు లేవు ఇవాళ అదే భవనంలో ఉన్నా కూడా సొంత బిల్డింగ్లో ఉన్న పరిస్థితి కూడా లేదు వాళ్లకు రేపటినాడు మాకు ఓటు వేసి గెలిపిస్తే పోడు భూముల పట్టాలు అయితే ఏవైతే ఉన్నాయో వాటిపైన సర్వహక్కులు కూడా గిరిజనులకు ఇచ్చే బాధ్యత భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేలు గెలిపిస్తే మీ అందరి దగ్గర చేస్తానని చెప్పి మాట ఇస్తున్నానని అన్నారు. మీకు రావాల్సిన పెన్షన్లు ఎలక్షన్ కళ్ళు రేషన్ కార్డులు ప్రభుత్వ కార్యాలయాలు మీకు అందవలసిన ప్రతి పథకం కూడా అమల అయ్యేవిధంగా చేస్తాం కాబట్టి భారతీయ జనతా పార్టీని ఆదరించాలని వీర్నపల్లి మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామానికి నేను వస్తాను ప్రతి గడప నేను తొక్కుతాను పార్టీ నాయకులతో కలిసి మిమ్మల్ని ఓటు అడగబోతున్న కాబట్టి మీరు ఆశీర్వదించాలని చెప్పి వేడుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, రాజు, గుడ్ నైట్ వెంకట్ రెడ్డి, ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ కంచర్ల పరుశురాములు,బిజెపి మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బండారి మహేష్, బీజేవైఎం అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు, జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, శక్తి ఇంచార్జ్ లింబాద్రి, శ్రీనివాస్, దిశా కమిటీ మెంబర్ బట్టు పీరియా, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్, ఓబిసి మండల అధ్యక్షులు తిరుపతి, యువకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సభతో ఆ పార్టీకి డిపాజిట్ దక్కదనేది స్పష్టమైంది

- నోట్లకు ఓట్ల దొంగ ఒకరు..ఆరు నెలలు ఎన్నికల ముందు వచ్చే టూరిస్ట్ దొంగ ఒకరు..
- ఇద్దరు దొంగలు ఏకమయ్యారు.
- ప్రజలంతా గమనిస్తున్నారు సరైన రీతిలో బుద్ధి చెబుతారు.
- చేతి గుర్తుకు ఓటు వేసే వాళ్ళు చేతులు ఎత్తండి అంటే ఎవరూ లేపలేదు.
- ఎన్నికల్లో కాంగ్రెస్కు డిపాజిట్ గల్లంతే.
- రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 11/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సభ జరిగిన తీరు రేవంత్ రెడ్డి, ఆ పార్టీ టూరిస్ట్ నాయకుడు మాట్లాడిన మాటలు అర్థమవుతుంది అక్కడ ఉన్న ప్రజల స్పందన చూస్తే కూడా అర్థమవుతుంది నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో స్కామ్ ల పార్టీ కాంగ్రెస్కు డిపాజిట్ దక్కదనేది స్పష్టమైందని రామగుండం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రజలను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసే వారు చేతులు లేపండి అంటే ఒక్కరు కూడా చేతులెత్తకపోవ డంతో కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలు గుర్తించారని తిరస్కరించారని దీంతో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అనేది తేటతెల్లమైందని రామగుండం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ శనివారం సింగరేణి స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు నైతిక విలువలు లేవని అర్థమైందని, పెన్షన్లు ఎంతమంది తీసుకుంటున్నారు చేతులు లేపండి అంతే కూడా సభకు వచ్చినవారు చేతులు పైకి లేపలేదని వారి సభను ప్రజలు తిరస్కరించారని స్పష్టమవుతుందన్నా రు.కాంగ్రెస్ పార్టీ బొగ్గు బ్లాక్ ల స్కాం బోఫోర్స్ కుంభకోణాలతో అవినీతి పాలన చేసిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ చేసిన తప్పిదాలకు ప్రైవేటీకరణ ఎం ఎం డి ఆర్ యాక్ట్ ప్రవేశపెట్టినట్టు చెప్పిందని ప్రైవేటీకరణతో ఓపెన్ టెండర్ల ద్వారా బొగ్గు బ్లాక్ ల వేలం చేపట్టిందన్నారు కాంగ్రెస్ కేంద్రంలో ఉన్న సమయంలో సహాయ మంత్రి దాసరి నారాయణరావు బొగ్గు బ్లాక్ స్కాం లో ఇరికారని అన్నారు.గోదావరిఖని జీడీకే ఫైవ్ ఇంక్లైన్ గనిని ఓపెన్ కాస్ట్ 5 గా మార్చాలని 1975లో కాంగ్రెస్ హాయంలోనే ఓపెన్ కాస్ట్ గనులను ప్రారంభించారని ఇది తెలియకుండా అవగాహన లేని పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి,టూరిస్ట్ నాయకుడు మక్కాన్సింగ్ ఓసిపి 5 తో బొందల గడ్డగా మారిందని మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే స్కాం ల పార్టీ అని,బి ఆర్ ఎస్ పార్టీ అంటే స్కీముల పార్టీ అని ప్రజల బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని అన్నారు.ఓట్లకు నోట్ల కేసులో దొరికిన దొంగ మరొక దొంగను గెలిపించమనడం సిగ్గుచేటు అన్నారు.ప్రతిసారి ఎన్నికల ముందు టూరిస్టు లాగా వచ్చి ఒకసారి అవకాశం అంటే ఓట్లకు నోట్ల కేసులో దొంగ వచ్చి ఇద్దరం దోచుకుంటాం అంటున్నారు రేవంత్ రెడ్డి నాలుక తాటి మట్ట అని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే చందర్ రుచుకుపడ్డారు.రామగుండంనియోజకవర్గం ఉద్యమాలకు పురిటిగడ్డ ఉద్యమకారులకు అండగా నిలిచిన ప్రాంతమని ఉద్యమ ద్రోహులు కాంగ్రెస్ ఉద్యమకారులపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు గమనిస్తున్నారని సరైన రీతిలో తగిన బుద్ధి చెబుతారని దొంగల మాటలు నమ్మరని సభతో స్పష్టమైందని అన్నారు.తెలుగు దేశంలో కొనసాగిన రేవంత్ రెడ్డి సోనియా గాంధీ పై అనేక విమర్శలు చేసి ఇప్పుడు అదే పార్టీలో ఉండి సోనియమ్మ దేవత అంటున్నాడు.బతుకమ్మ పండుగను సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచమంతా చాటిన టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవితక్క పై అవాకులు చవకులు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నాలుక నా తాటి మట్టనా అన్నారు.స్కామ్ ల పార్టీ కాంగ్రెస్కు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ ప్రజలంతా డిపాజిట్ రాకుండా చేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రజలను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి రామగుండం ఎమ్మెల్యే చందర్ తో పాటు రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె మల్లయ్య బి ఆర్ ఎస్ ప్రతినిధులు చిప్ప రాజేశం మురలీధర్ రావు పేస్ శ్రీనివాస్ జిమ్మి బాబు జెవి రాజు టి శంకర్ గౌడ్ మహిళా నాయకురాలు మూల విజయ రెడ్డి కళావతి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ అజయ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ..
# ప్రైవేట్ టీచర్స్‌తో ఆత్మీయ సమావేశం



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని ఆకాంక్షింస్తూ.. ప్రైవేట్ టీచర్స్ మరియు ప్రైవేటు లెక్చరర్స్ తో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఖమ్మం నగరం,ఎస్పీ ఆఫీస్ రోడ్ పల్లా కిరణ్ నివాసం నందు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పల్లా కిరణ్ అద్వర్యంలో ప్రైవేట్ టీచర్స్ ప్రైవేట్ లెక్చరర్స్ తో జరిగిన ఆత్మీయ సమేళనానికి సుమారుగా 250 టీచర్స్ మరియు లెక్చరర్స్ పాల్గొనడం జరిగింది. పల్లా కిరణ్ మాట్లాడుతూ మనకు నిత్యం అందు బాటులో ఉండే, ఖమ్మంజిల్లా అభివృద్ధి ప్రధాతకు అదేవిధంగా కరోన సమయం లో టీచర్స్ కి మరియు లెక్చరర్స్ కి అండదండగా ఉన్న అజయ్ అన్నకి మీరు, కుటుంబసభ్యులు, మీ కొలీగ్స్ మరియు సామాన్య ప్రజానీకానికి కూడా మద్దతు తెలపాలని తెలియజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా నేను కూడా కరోన సమయంలో మీకు అన్ని విధా లుగా అండదండగా ఉండడం జరిగింది. అనేక సందర్భలలో మీకు చేయూతనివ్వడం జరిగింది. ఇందుకు గాను అజయ్ అన్నని భారీ మెజారిటీతో గెలిపించాల్సింది గా విన్నవించుకున్నారు. ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ కూడా అజయ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమనికి ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్, తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫెడ్రేషన్ రాష్ట్ర నాయకులు ఎస్ కె సిద్దా సాహెబ్, వివిధ కళాశాలు , పాఠశాలల నుంచి అధ్యాపక, ఉపాధ్యాయులు జానిమియా, రమేష్, నాగేంద్ర, నారాయణరావు, ఎం.వి.ఆర్, పుల్లారావు, మధు, ఉమామహేశ్వ రరావు, గోపి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అకాశం నుండి పాతళం వరకు కాంగ్రెస్ అవినీతి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 11/అక్షరం న్యూస్:** అకాశం నుండి పాతళం వరకు 2 జీ స్పెక్ట్రం నుండి బొగ్గు బావుల దాకా కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ అంటేనే కుంభకోణాలని టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు.శనివారం గోదావరిఖని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు మల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవంత్ రెడ్డి సభ ను ఈ ప్రాంత ప్రజలంతా తిరస్కరించారని ఇక్కడ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ విజయం ఖాయమని స్పష్టమైయుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎర్ర జెండా యూనియన్లు సింగరేణి లో వారసత్వం ఉద్యోగాలు పోగోట్టి కార్మికుల వారసుల జీవితాలు నాశనం చేశారన్నారు.సిఎం కేసీఆర్ వచ్చాకే వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించారని కారుణ్య నియమాకాల ద్వారా సింగరేణి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది సిఎం కేసీఆర్‌దన్నారు. రాష్ట్రం లో దేశంలో 2004 నుండి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఓసిపిలు మూసివేశారని ప్రశ్నించారు. సిఎం కేసీఆర్ పై తెలంగాణ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో రాష్ట్రం లో రామగుండం లో బీ.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. రామగుండం నియోజకవర్గం ప్రజలు బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ని గెలిపించబోతున్నారన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

**- కారు గుర్తుకు ఓటు వేసి కేటీఆర్ ను గెలిపించండి..**

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి**





**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 11 (అక్షరం న్యూస్):** అడవి పదిర గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యకర్తలతో కలిసి అడవి పదిర పలు గ్రామాల్లో గడపగడపకు ఈనెల 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి మంత్రి కేటీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మహిళ పక్షపాతి, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అనేక సంక్షేమ పథకాలతో అలరిస్తున్నారని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు రూ.1,00,116 ఇవ్వడం జరుగుతుందని, ఆసరా పింఛన్లు, ఒంటరి మహిళా పింఛన్లు, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, రైతు బంధు ఇలా అనేక పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల లక్ష్మీరాజం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 11, అక్షరం న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధులు,భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో లో పట్టణ అధ్యక్షులు ఫారుఖ్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఏస్.కే. అక్బర్ అలి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో న్యాతరి శ్యాంసుందర్, గోరె, దున్నపోతు రాజయ్య,చింతల రాజు,ఫరూక్,రఫిక్, సిరజ్ ఫహీం, కొలనుర్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికల సునామీ



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 11 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ బండారి స్రవంతి - కిష్టస్వామి పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శంకరి స్వామి తదితరులున్నారు.

## చంద్రమోహన్ మృతికి ఎంపీ నామ సంతాపం..

**- కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి..నామ**

**- విలక్షణమైన నటుడి మృతి చిత్ర పరిశ్రమకు**

**- తీరని లోటు.. నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** ప్రముఖ సినీ నటులు మల్లంపల్లి చంద్రమోహన్ మృతికి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి పలు ఫిలింఫేర్, నంది, ఉత్తమ అవార్డులు సొంతం చేసుకున్న చంద్రమోహన్ మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటని నామ విచారం వ్యక్తం చేశారు. విలక్షణమైన నటనతో ప్రేక్షకులను మెప్పించి, ప్రశంచ లందుకుని, తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని , వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. దాదాపు 932 చిత్రాల్లో నటించిన చంద్రమోహన్ హీరోగానే కాకుండా విభిన్న పాత్రలు పోషించి,ప్రేక్షకుల మనసు దోచుకున్నారని అన్నారు. ఆయన నటన చిరస్మరణీయం అన్నారు. తమిళ చిత్రాల్లో కూడా ఆయన రాణించారని అన్నారు.సిరిసిరిమువ్వ లాంటి ఎన్నో ఆణిముత్యం లాంటి చిత్రాలు చేశారని నామ కొనియాడారు.

### విశ్వరూప మహాసభకు తరలిన మాదిగ సోదరులు..



**ఖమ్మం/ వైరా నవంబర్ 11 (అక్షరంన్యూస్):** హైదరాబాదులో జరుగుతున్న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో విశ్వరూప మహాసభకు ఇందిరానగర్ ఎస్సీ కాలనీ నుండి భారీ ఎత్తున మాదిగ సోదరుల బయలుదేరారు. తొలుత ఆదూరి ప్రేమ్ కుమార్ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం వైరా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కొ కన్వీనర్ కరిశ రమేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పెద్ద ఎత్తున మాదిగలు బయలుదేరరాని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగు లక్ష్మయ్య, పమ్మి దాసు, కాంపెల్లి వెంకట్, మమ్మీ విజయ్, కుక్కల నాగభూషణం, మోదుగు సురేష్, కరిశ వాసు, పమ్మి సైదులు, చాట్ల దానియేలు, దేవరపల్లి కాంతారావు, ఇశ్నేపల్లి వెంకటేశ్వరరావు, చలపతి, సైదులు, రాంబాబు, పమ్మి సతీష్, అంబేద్కర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైరా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక...



**ఖమ్మం/ వైరా నవంబర్ 11 (అక్షరంన్యూస్):** వైరా మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకూరి చలపతిరావు శిక్షణ జరిగిన సమావేశంలో వైరా మండల అధ్యక్షులుగా కిలారి సురేందర్ సెక్రటరీగా రచ్చబండ కృష్ణయ్య ఏ ఏ గ్రౌండ్ గా సభ్యులు ఆమోదం తో ఎన్నుకోవడం జరిగినది. ఆమోదించిన చెరుకూరి చలపతి విధిని వైరా మండల అధ్యక్ష కార్యదర్శులుగా నియమించడం పట్ల ప్రకటన తెలియజేశారు. వైరా పట్టణ అధ్యక్షులు కార్యదర్శులుగా మన్యం పల్లి. ప్రదీప్ సెక్రెటరీగా పరసా రామకృష్ణ నియమితులైనట్టు ప్రకటించడం జరిగింది. అదేవిధంగా తెలుగు యువత అధ్యక్షులుగా నామ ఆనంద్ నియమించినట్టు తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఆమోదం మేరకు తెలపడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఆమోదం తెలపడం జరిగింది. కొత్తగా ఎన్నికైన బాధ్యులకు పార్టీ నాయకులు అయిన మోత్కూరు వెంకటేశ్వరావు, మాదినేని రామారావు, సూర్యదేవర వెంకటకృష్ణ, మేదమెట్ల పూర్ణచంద్రరావు చిట్యాల పుల్లయ్య కోడెదాసు బోడెంపూడి మురళి, సేవా కాంతారావు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల గ్రామ కమిటీలందరూ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గా వెంకన్న...



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 11/అక్షరం న్యూస్:** కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గా భూక్య రామ్ తండా కు చెందిన భూక్య వెంకన్న నియమితులయ్యారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవికుమార్ వెంకన్నకు నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ప్రకటించారు. తన నియామకానికి కృషిచేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, పిసిసి సభ్యుడు దస్రు నాయక్,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,సొసైటీ మాజీ అధ్యక్షుడు బండారు వెంకన్న,గంట సంజీవరెడ్డి,బండారు దయాకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు నామ దీపావళి శుభాకాంక్షలు...

**- అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి ...**

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు దీపావళి శుభాకాంక్షలు**



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. హిందువులు అంతంత పవిత్రంగా , భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో దీపావళి ముఖ్యమైనదని అన్నారు. చీకటిపై కాంతి, చెడుపై మంచి , నిరాశపై ఆశ విజయానికి ప్రతీకగా జరువుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జీవితంలోని చీకట్లను పారదోలి వెలుగులు నింపేదే దీపావళి అన్నారు. దీపావళి అంటేనే సరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణాసంచాల జిలుగుల్లో కుటుంబంతా జరుపుకునే వేడుకలని పేర్కొన్నారు. ఈ పండుగ వేళ అంతా సుఖ సంతోషాలుతో జీవించాలని అన్నారు. తమ జీవితాల్లోని చీకట్లను తరిమేసి తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సంపద, ఐశ్వర్య వృద్ధి, ఆరోగ్యంతో తులతూగాలన్నారు. మహా లక్ష్మీ ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరి ఇంట సిరులు, ఐశ్వర్యం వృద్ధి చెందాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నరకాసురుడి వధించిన సందర్భంలో ప్రజలు దీపాలు వెలిగించి, ఆందోత్సాహాలతో స్వాగతం పలికారని,అలాగే ఈ ఎన్నికల్లో కూడా దూస్టత్వాన్ని తుదముట్టించి, విజయం సాధించి,హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కు విజయ దరహాసంతో ఘన స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం గా బాధ్యతలు తీసుకోగానే అందరం మరింత సంతోషంతో పండుగ జరువుకుందామని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# 2018కి ముందు నీ స్థానికత ఎక్కడా?

**- మైక్ ఇస్తే రెండు నిమిషాలు మాట్లాడలేని గొప్ప చరిత్ర నీది..**

**- పాలేరు నియోజకవర్గం అంతటా దళిత బంధు ఇస్తాం ..**

**- ఆత్మీయ సమావేశంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్) ఖమ్మం రూరల్ :** హైదరాబాదులో సెటిలై బాగా డబ్బులు సంపాదించి.. సరిగ్గా ఎన్నికలకు 15 రోజులు ముందు వచ్చి..కాంగ్రెస్ సీట్ పై గెలిచి స్థానికులు, స్థానికేతరులు అని మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు . మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల "మా"కాంప్లెక్స్ లో శనివారం సయ్యద్ సాదిఖ్ అలీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... తాను ఖమ్మం జిల్లా బిడ్డను ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయాలుచేశాను... ్తన్నానన్నారు. అన్ని గ్రామాలు తనవేనని ప్రజలంతా నా కుటుంబ సభ్యులే అన్నారు. మైక్ ఇస్తే సరిగ్గా రెండు నిమిషాలు కూడా తన మనసులో మాట చెప్పలేని గొప్ప చరిత్ర ఉన్న వారంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు ఎమ్మెల్యేగా దీవిస్తే పాలేరులో ఇప్పుడు నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని విమర్శించారు. అందులోనూ రూరల్ మండలంలో ఓ షాడో ఎమ్మెల్యే ఉన్నాడని, అతను చేసే దౌర్జన్యాలు , కబ్జాలు ఇతరత్రా పనులు అన్ని ఇన్ని కావన్నారు . ఐదేళ్లుగా జరిగిన అరాచకాలు అన్నిటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తగిన బుద్ధి చెప్పబోతున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సెక్యులర్ పార్టీకి ప్రజలంతా మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లుతారన్నారు. మీ మనసుల్లో ఉన్న శీనన్నగా వచ్చానని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం భగత్ వీడు తండా బీఆర్ఎస్ సర్పంచ్ , ఉప సర్పంచ్ , ఎంపిటిసి, 100 కుటుంబాలు పొంగులేటి సమక్షంలో చేరాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మద్ది మల్లారెడ్డి , మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, భూక్య సురేష్ నాయక్ , వెంపటి రవి, వెంపటి వెంకన్న, కళ్లెం శేశిరెడ్డి , ప్రతిమా చారి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ , సిపిఐ నాయకులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , చెరుకుపల్లి భాస్కర్, దండి రంగారావు , వెంపటి సురేందర్ ,వెన్నం భాస్కర్ , ముత్తగూడెం సిపిఐ ఎంపీటీసీ మొహమ్మద్ జాస్మిన్ , యువజన సంఘం నాయకులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, వెంపటి రాము, ఉపేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ విశ్వరూప మహాసభ విజయవంతం

**- లక్ష లాదిగా కదలి వెళ్దాం**

**- మాదిగ మాదిగ ఉపకులాల హక్కులను సాధించుకుందాం**





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 11(అక్షరం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గంగారం కొత్త గూడ మండలల నుండి కొత్తగూడ మండల ఇంచార్జ్ మిడతపల్లి యాకయ్య మాదిగ,గంగారం మండలఇంచార్జి తీగల ప్రేమ్ సాగర్ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోమందకృష్ణ మాదిగ నిర్వహించినవిశ్వరూప మహాసభకు తరలి వెళ్లే క్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలమాలతో నివాళు లర్పించి బయలుదేరిన మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు జిల్లా సీనియర్ నాయకుడు బాల్య శంకర్ మాదిగ గంగారం మండలం అధ్యక్షుడు ధార చిరంజీవి మాదిగ టౌన్ అధ్యక్షుడు పెరిక ప్రసాద్ మాదిగ దార రామస్వామిమాదిగ నర్సయ్య విజయ్ గూడెల్లి రవి ప్రశాంత్ బిక్షపతి విక్రమ్ బన్నీ రాకేష్ భార్గవ్ యుగంధర్ వినయ్ వాన రాసి సమ్మయ్య ఫస్ట్ టైం బిక్షపతి ఉమేష్ శివ రమేష్ తీగల ప్రిన్స్ మహిళా కమిటీ కొత్తగూడ ఉమ్మడి మండల ఇన్చార్జి తీగల సృజన నాగలక్ష్మి స్వరూప రజిత వర్షిని ప్రసన్న ఐశ్వర్యరాయ్ అన్విత మంగ లక్ష్మి తదితరులు పాల్గొని వెళ్లడం జరిగింది వెళ్లిన గ్రామాలు వెలువెళ్లి ఓటాయి చింతా అనిల్ చింత కుమార్ రాంపురం బత్తులపల్లి కార్లయి పగుళ్లపల్లి ఈశ్వర గూడెం ఎద్దులపల్లి ఎంచగూడెం ఈ గ్రామాల నుండి నాయకులు బొజ్జ జంపయ్య ఈశ్వరయ్య నవీన్ చిరంజీవి సునీల్ సూరయ్య రవి కొమ్మాలు ఎల్ల స్వామి సూరయ్య ప్రసాద్ గుండె శ్రీను డేవిడ్ పాల్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారుద.

# డీడీలు కట్టిన ప్రతి యాదవ కురుమలకు గొర్రెలు ఇప్పిస్తాం...

**- యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** డీడీలు కట్టించుకుని నమ్మకద్రోహం చేసిన కెసిఆర్ ను యాదవ కురుమలు గద్దె దించాలని, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని , డీడీలు కట్టిన యాదవ కురుమలందరికి 90 రోజులలో గొర్రెలు ఇప్పిస్తామని, సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కూసుమంచిలో నిర్వహించబడిన పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున దాదాపు 5000 మందికి పైగా యాదవ కురుమలు ఆటోలు ట్రాలీలలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మల్లి బాబు యాదవ్ వారం రోజుల నుండి నియోజకవర్గంలో పర్యటించి యాదవ కురుమలనుకలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణం పోయినా మాట ఇస్తే కట్టుబడి ఉండే నమ్మకమైన యాదవ కురుమలు రాష్ట్రవ్యాప్తంగా 8135 సంఘాలుగా ఏర్పాటు చేసుకున్నారని, 354,791 మంది లబ్ధిదారులకుగాను 1,20,000 మందితో , ఖమ్మం జిల్లాలో దాదాపు 11,000 మంది లబ్ధిదారుల వద్ద డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇస్తానని నమ్మకద్రోహంతో మోసం చేసిన కెసిఆర్ మోసం చేశాడని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని,చెప్పి ఇవ్వకుండా మోసం చేశాడని, తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ ప్రకటనలు లేక నిరుద్యోగులు, గిట్టుబాటు ధర లేక కౌలు రైతులు, వ్యాపారస్తులు, చివరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు సర్పంచులు కూడా, చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, సస్యశ్యామలంతో కళకళలాడే తెలంగాణను నిలువునా దోచుకుని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా, అవినీతిమయంగా మార్చిన కేసిఆర్ ను తప్పక ఓడించాలని పిలుపునిచ్చారు. యాదవ కురుమలకు నియోజకవర్గం స్థాయి లో గొర్రెల మార్కెట్ యార్డు నిర్మించాలని, ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని, గొర్రెలకు బదులు దళిత బంధులాగా అకౌంట్లో నగదు బదిలీ చేయాలని,, ఎన్ఎల్ఎం స్కీముకు బ్యాంకు తో సంబంధం లేకుండా నేరుగా రుణాలు ఇప్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు పుచ్చకాయల వీరభద్రం, వెన్నపూసల సీతారాములు, ఎనికె జానకి రామయ్య, మూడు ముంతల గంగరాజు బమ్మిడి శ్రీనివాస్, దుబ్బాకుల పిచ్చయ్య, దుబాకుల వెంకటేశ్వరరావు, చెన్ను వెంకటరమణ పల్లెబోయిన శ్రీనివాస్, లోడిగ వెంకన్న, పద్ది ఆగమయ్య, దొడ్డి సాంబయ్య, మేకల సైదులు, గూదే భద్రయ్య మెండే వెంకటేష్, బారి వీరభద్రం, బారి శ్రీను, చిలకల సీతారాములు, చిలకల భూషయ్య, తదితర యాదవ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం హోల్ సేల్ కూరగాయల మార్కెట్‌లో తుమ్మల నాగేశ్వరరావు ప్రచారం



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం లో ఉన్న హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లో శుక్రవారం గోపిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ప్రచారం చేపట్టారు.ఇందులో భాగంగా తుమ్మల నాగేశ్వరరావు హోల్ సేల్ వ్యాపారులను,హామీలను, రైతులను ఓట్లు అభ్యర్దించారు.ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ నేను చేసిన అభివృద్ధి గూర్చి మాట్లాడను.చేయబోయే అభివృద్ధి గూర్చి మాత్రమే చెప్పారు.హస్తం గుర్తుకు ఓటు వేసి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు స్కిం లను ప్రజల కు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావీద్,జిల్లా సీనియర్ నాయకులు శెట్టి రంగారావు,నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు, వెజిటబుల్ కమిషన్ వ్యాపారులు నాళం నాగేశ్వరరావు, తోట వీరభద్రం, ఉపేందర్,లింగం నరేందర్, బీరెడ్డి రమేష్, వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 4 లక్షల 16 వేల 860 రూపాయలు విడుదల



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -11 అక్షరం న్యూస్:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 49 లక్షల 16 వేల 860 రూపాయల్లో సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి కోటి 4 లక్షల 16 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సరైన ఆధారాలు సమర్పించ నందున 45 లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 116 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1295 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ మయమైన చింతలతండా..

**- ఊరంతా కాంగ్రెస్ లోకి.. బీఆర్ఎస్ ఖాళీ...**
**- పెద్దమొత్తంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన తండా వాసులు..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్) కూసుమంచి :** కూసుమంచి మండలం చింతలతండా గ్రామం అంతా కాంగ్రెస్ మాయమైంది.. ఇటీవలే కేశ్వాపురం గ్రామపంచాయతీ ఇంచార్జ్ సర్పంచ్ దరావత్ కోటమ్మ,భద్రు దంపతులతో పాటు మరికొంత మంది వార్డు సభ్యులు కాంగ్రెస్ లో చేరగా శనివారం రోజున సర్పంచ్ కోటమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్యగారు, సీడీసీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు ఆధ్వర్యంలో చింతలతండా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో భారీగా ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. చింతలతండా కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బానోతు గోపి, నాగేశ్వరరావు, ధరావత్ వెంకటేశ్వర్లు, మదు, రాందాస్, వెంకటేశ్వర్లు, సోమ్లా పార్టీలో చేరగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. చింతలతండా గ్రామ గిరిజనులకు సంపూర్ణ సపోర్టు ఉండాలని, సమస్యలను పరిష్కరించాలని కోరగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కచ్చితంగా అండగా ఉంటానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకుడు దరావత్ కృష్ణ, మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.

## ఉద్యమ ఆకాంక్షను కేసీఆర్ మరచిపోయాడు.

**- తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్ /నవంబర్ 11 (అక్షరం న్యూస్):** ప్రభుత్వం సామాన్యునికి అందుబాటులో లేకుండా పోయిందని కేసీఆర్ అన్ని తానై వ్యవహరిస్తున్నారని, ఉద్యమ ఆకాంక్షను కేసీఆర్ మర్చిపోయారని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. శనివారం పట్టణంలోని సాయి రూప గార్డెన్లో నిర్వహించుకున్న తెలంగాణ జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ అభ్యర్థి వొడితేల ప్రణవ్ కు మా మద్దతు తెలుపుతున్నావని అన్నారు. పివి జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భూమండలం లో ఎవరినైనా కలువచ్చు కానీ కేసీఆర్ కెసిఆర్ ని మాత్రం కలలేమని మోడీ పర్మిషన్ ఇచ్చిండు కాబట్టే కాలేశ్వరం ప్రాజెక్టు పై ఏం మాట్లాడడం లేదని రాష్ట్రంలో మూడువేల స్కూల్స్ మోసేసారని ఉన్న హాస్పిటల్లో సరైన వైద్యం అందడం లేదు అని బెల్ షాపులు పెట్టి జనాలకు తాగుడు అలవాటు చేశారని కేసీఆర్ కుటుంబం ప్రశ్న పత్రాలు అమ్ముకోవడం వల్లే ప్రవళిక అనే అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కేటీఆర్ ప్రేమ విఫ్లమై ఆత్మహత్యకు పాల్పడిందని చెప్తున్నారని ఎంతవరకు సమంజసం అని అన్నారు.అమ్మాయిని బదనాం చేసి బిఆర్ఎస్ గెలవాలని చూశారని అన్నారు.

# కొమ్మూరి గెలుపుకు కృషి...

**- మాజీ ఉపసర్పంచ్ మట్టి బాల్ రాజ్...**



**బచ్చన్నపేట/నవంబర్11/అక్షరం న్యూస్:** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తమ్మడపల్లి మాజీ ఉప సర్పంచ్ మట్టి బాల్ రాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొమ్మూరి కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా బాల్ రాజ్ మాట్లాడుతూ... జనగామ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ మెజార్టీతో గెలిపించాలని, ఈ ప్రాంత అభివృద్ధి చేసిన ఏకైక వ్యక్తి కొమ్మూరిప్రతాప్ రెడ్డి అని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు చేరువైందని అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలన లో సాధ్యమౌతుందని ధీమా వ్యక్తం చేశారు. పెన్షన్ల పెంపు, ఏకకాలంలో రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తుందని, రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు 16 వేల రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేరుస్తుందని, అందుకోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ , సీనియర్ నాయకులు దొమ్మాట మల్లేష్, తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సానికే రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి కళాశాలలో గ్రీన్ దీపావళి సంబరాలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 11, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో గ్రీన్ దీపావళి సంబరాలు నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులు కళాశాలలో దీపాలతో, పూలతో అలంకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు దీపావళి తో పాటు ఓటు ప్రాధాన్యతను తెలిపారు.ప్రతి విద్యార్థి తో పాటు కుటుంబంలో అందరూ ఓటు హక్కు వినియోగించుకొవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ పర్యావరణానికి హానికరమైన టపాసులు కాల్చకుండా కాలుష్యాన్ని నివారించి దీపావళి పండుగ జరుపుకోవాలని.అందుకే గ్రీన్ దీపావళి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతుని కుటుంబానికి శ్రీసీతారామ సేవా సమితి అండ..!



**జ్యోతి నగర్ నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టీపీసీ సమీపంలోని మెడిపెల్లికి చెందిన నిరుపేద రాంటెంకి ప్రభాకర్ ఇటీవల మృతి చెందగా, అతని కుటుంబానికి ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. శనివారం ప్రభాకర్ దశదిన కర్మ నిర్వహణ కోసం శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు రూ.మూడు వేల విలువైన నిత్యావసర సరుకులు, బియ్యంను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి స్పందించి సేవా సమితి సభ్యులు డీఎస్ కుమార్ రూ.1,000, కార్తీక్ రూ.1,000 చొప్పున వారి వంతుగా అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... ప్రభాకర్ మృతితో అతని కుమారుడు ఇంటర్ చదువు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, సేవా హృదయం ఉన్న మానవతావాదులు స్పందించి మృతుని కుమారునికి చదువును కొనసాగించేలా చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందల రమాదేవి, సరితలక్ష్మీ, మేడీ సుభద్ర, మేడగోని స్వప్న, కొండు రమాదేవి, పిట్టల చంద్రకళ, సిరినందు శోభమ్మ, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 11 (అక్షరం న్యూస్):** దీపావళి పర్వదినం (దీపాల పండుగ) సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలి వెలుగుల్ని ప్రసరింపజేసే ఈ పండుగకు భారతీయ సంస్కృతిలో విశిష్ఠత ఉందన్నారు. ప్రతి ఇంట శాంతి సౌభాగ్యాలు, సిరిసంపదలతో వెలుగులు విరజిమ్మాలని ఎంపీ వద్దిరాజు ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.అన్ని వర్గాల వారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రమాదాలకు దూరంగా తగు జాగ్రత్తలతో ప్రశాంత వాతావరణంలో పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎంపీ రవిచంద్ర అభిలషించారు.

# సేవ చేసే భాగ్యం మరోసారి కల్పించండి...





- బాణోత్ మదన్ లాల్

**ఖమ్మం/ వైరా నవంబర్ 11( అక్షరంన్యూస్):** కొణిజర్ల మండలం లో శనివారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చిన్న గోపతి ప్రచారం లో పాల్గొన్నా బాణోత్ మదన్ లాల్ కు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం అనంతరం, పెద్దగోపతి, పెద్ద మునగాల, రెడ్డిగూడెం, సీతారాంపురం, కాచవరం, పాత కాచారం, చిన్నమునగాల గ్రామాల్లో మదన్ లాల్ ఎన్నికల ప్రచారం కొనసాగింది,పలు చోట్ల మదన్ లాల్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాదన లాల్ మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డల మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలు నాకు ఒక పెద్ద కుటుంబం అని ఆ కుటుంబానికి సేవ చేసే భాగ్యం మరోసారి నాకు కల్పించాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రంలో మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలే నా బలం నా బలగం అని అన్నారు. ఓట్ల సమయంలో వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీలను నమ్మొద్దని అన్నారు. సుపరిపాలన అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేసుకుందామని అన్నారు. ఇంటి ముందుకే మిషన్ భగీరథ ద్వారా ప్రతి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యమై ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని మరోసారి నాకు కల్పించాలని కారు గుర్తుపై ఓటు వేసి నన్ను దీవించి అసెంబ్లీకి పంపించాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, మరోసారి సంక్షేమ పథకాలు ఆగకుండా ఉండాలి అంటే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోట్ల కవిత తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అవగాహనపై టిఎస్ఎస్ కళాజాత..






**ఖమ్మం/ వైరా నవంబర్ 11 (అక్షరంన్యూస్):** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, వైరా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి నలగాటి సుధాకర్ రావు టిఎస్ ఎస్ కళాబృందం వైరా నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలలో పల్లిపాడు, లాలాపురం, శాంతినగర్, కాలనీ బీసీ కాలనీ సోమవరం, దుద్దేపూడిలో ఓటు హక్కు ఓటు వినియోగం ఓటు ప్రాముఖ్యతపై కళా ప్రదర్శనలు ఇస్తున్నది. నియోజకవర్గం ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు ఒత్తిడికి లోను కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జాన్, కోటి గీతాలు ఆలపిస్తున్నారు. ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దీనిని అమ్ముకోవద్దంటూ ఓటు అంటే కరెన్సీ నోటు కాదంటూ మాచర్ల కృష్ణ, జ్యోతి పాడే పాటలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటును అమ్ముకోకూడదంటూ పిడియాల లక్ష్మన్ ఆలపించిన గీతం ఆకట్టుకుంటుంది. ఈ ఓటరు చైతన్య రథం ఈ నియోజకవర్గంలో పది రోజులపాటు ఓటర్లను చైతన్యం చేస్తుందని టిఎస్ ఎస్ టీం కోఆర్డినేటర్ మిమిక్రీ సుధాకర్ తెలియజేశారు. నియోజకవర్గ ఓటర్లందరూ నిర్భయంగా సి విజిల్ యాప్ ద్వారా ఎక్కడ ఏం జరిగినా తెలియజేయవచ్చంటు వారు కోరారు. మద్యానికి, డబ్బుకు లోబడి ఓటు వేస్తే తర్వాత అభివృద్ధి కుంటుపడుతుందని వారు కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారు.

# మదన్‌లాల్‌ను గెలిపించాలి అంటూ ప్రచారం..



**ఖమ్మం/వైరా నవంబర్ 11 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డు రాజశేఖర్ నగరంలో వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తూ బాణోత్ మదన్ లాల్ కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి ఒక్కరికి కేసీఆర్ సంక్షేమ పథకాలను చూపిస్తూ కెసిఆర్ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మనందరిలో ఒకడిగా ఉండే మన కుటుంబ సభ్యుల ఉంటూ ఆపద వస్తే అండగా ఉంటూ సమస్యలపై స్పందించే వ్యక్తి బాణోత్ మదన్ లాల్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాణోత్ మదన్ లాల్ కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, మాదినేని దుర్గాప్రసాద్ ,షేక్ బీబాసాహెబ్, విలాసాగరం నరేష్ ,విలాసాగరం సురేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణా ర్జునరావు, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరయ్య,డాక్టర్ కాపా మురళి క్రిష్ణా, కౌన్సిలర్ లు డాక్టర్ కౌటాయ్య,మాదినేని సునీత ప్రసాద్, దోంతేబోయన వెంకటేశ్వర్లు,లాగడపాటి ప్రభాకర్, మాదినేని ప్రసాద్, గుమ్మడదల వెంకట నారాయణ, తన్నీరు జ్యోతి,వజినేపల్లి చక్రవర్తి, ఉయ్యూరి రమ క్రిష్ణా,నందిగమ మనోహర్,తన్నీరు కిషోర్, మంచికంటి అప్పారావు,పణీతి సురేష్, ఏలురి నరసింహారావు,నుకవరపు శ్రీనివాస్ రావు, విలసాగరం నరేష్,పసుపులేటి సురేష్,నల్లగొండ నాని, మదుపల్లి క్రిష్ణా, ముదిగొండ పుల్లయ్య, మన్నేపల్లి శ్రీనివాస్ రావు, మాచర్ల శంకర్, గుడిమేట్ల రవి, కర్నాటి భద్రయ్య, రాజేష్, సోమవారం వల్లేపు రాము తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం ఒకే ఒక్క అవకాశం ఇవ్వండి..

-అన్నా అంటే నేనున్నా అని పలుకుతా
-సిర్సపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా
-గ్రామంలో ఉన్న దేవాలయాలు కట్టిస్తా
- హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/నవంబర్ 11 (అక్షరం న్యూస్):** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీరంతా నా వెంట ఉండి నన్ను గెలిపిస్తే మీ కష్టసుఖాల్లో నేను ఉంటా అని ఎమ్మెల్సీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలోనే ఉంటూ ఏ ఇంట్లో కష్టమొచ్చిన మీరు ఏడిస్తే ఏడ్చాను నవ్వితే నవ్వాను అని అన్నారు. ఇప్పుడు మీరే నా బలం మీరే నా బలగం అని మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హుజరాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి,పోతిరెడ్డి పేట గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సిర్సపల్లిలోని శివాలయం,రామాలయం తోపాటు పోచమ్మ గుడిని నిర్మిస్తానని అన్నారు. అలాగే ఈ గ్రామం అంతా ఏకపక్షాన నిలబడి నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని కూడా దత్తత తీసుకుంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజల మనసు గెలుసుకున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడు ఆలోచించి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ మరోసారి పేద ప్రజల కోసం మేనిఫెస్టో రూపొందించారని, ఈ మేనిఫెస్టో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయన్నారు. మేనిఫెస్టోలో సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీని 15 లక్షల పెంచుతామని అన్నారు. దీంతోపాటు ప్రతి కుటుంబానికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకం తో 5 లక్షల ఉచిత బీమా అందిస్తూ గ్యాస్ సిలిండర్ ని కూడా 400 కి అందించనున్నామని అన్నారు. గత ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటలకు అవకాశం కల్పించిన హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయాడని, నాకు ఒకే ఒక్క అవకాశం ఇస్తే హుజురాబాద్ రూపు రేఖలు మార్చి చూపిస్తానని అన్నారు. హుజురాబాద్ ని సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని, అలా చేయకుంటే మరోసారి మీ ముందుకు వచ్చి ఓటు కూడా అడగనని అన్నారు. దీంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు కుల భవనాలు, మహిళా భవనాలతో పాటు రోడ్లు ,డ్రైనేజీలు అన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గృహలక్ష్మి, బిసి లోన్లు పెట్టుకున్న వారికి కూడా అందరికీ అమలు చేస్తున్నామని, డిసెంబర్ 3 తర్వాత చెక్కులు కూడా పంపిణీ చేస్తామని అన్నారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎడవల్లి కొండాల్ రెడ్డి, బండ శ్రీనివాస్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ప్రచారం ప్రారంభం..

- వైరాలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను రాందాస్ నాయక్ ప్రచారం..



**ఖమ్మం/ వైరా నవంబర్ 11( అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ నిర్వహించి, ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పాల్గొని ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం 20 వార్డు నుంచి తొమ్మిదవ వార్డు వరకు ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ కి అఖండ స్వాగతం పలికి రాందాస్ నాయక్ తో పాటు ఆయన విజయాన్ని కాంక్షిస్తూ భారీ ఎత్తున పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజానీకం నాయకులు పాల్గొని రాందాస్ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేస్తున్న వివిధ వార్డులకు సంబంధించిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ..ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరు సీతారాములు, వార్డు కౌన్సిలర్ లక్ష్మీబాయి, బత్తుల గీత శ్రీను, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, దాసరి దానియేలు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, పనితి ఉష సైదులు, పోదిల హరినాథ్, ధర్నా రాజశేఖర్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పనితి శ్రీను, పల్లపు కొండలు, యడ్లపల్లి వీరయ్య చౌదరి, మిత్ర పక్ష నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బీఎస్పీ పార్టీ అభ్యర్థి సుజయ్ కుమార్...




**జనగామ/నవంబర్11/అక్షరం న్యూస్:** జనగామ నియోజకవర్గం నుంచి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థిగా స్థానికుడు తూడి సుజయ్ కుమార్ నామినేషన్ దరఖాస్తులను సమర్పించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా సుజయ్ కుమార్ మాట్లాడుతూ.... జనగామ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రధాన పార్టీలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించాయని పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీని గెలిపిస్తే, అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని, ఈ ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రానికి తన నాయకత్వం అవసరం ఉందని, ప్రజలు తమ విలువైన ఓటును ఏనుగు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-11 (అక్షరం న్యూస్):** యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణాచేస్తున్నారుఅనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పేరుతో మరికొందరు.. పట్టపగలే దోచుకుపోయేది మరికొందరు.. రాత్రివేళల్లో దొంగతనంగా దోచుకెళ్లేవారు ఇంకొందరు. మార్గాలు ఏవైనా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇసుక కనిపిస్తే చాలు జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.ముస్తా బాద్ మండలం లో ఎలక్షన్ కోడ్ ను ధిక్కరిస్తు విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా దందా కొనసాగుతుంది టిప్పర్లు, ట్రాక్టర్లతో వాగుల్లోని ఇసుకను తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.నామపూర్, చీకోడ్,చిప్పల పల్లి గ్రామాల గుండా అక్రమ ఇసుక రవాణా జిల్లా సరిహద్దు ధాటిస్తున్నారు ఇదంతా జరుగుతుండగా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాలని కోరుతున్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో దీపావళి సంబరాలు




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్ /నవంబర్ -10 (అక్షరం న్యూస్):**జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ లోని వివేకానంద విధ్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో "ముందస్తు దీపావళి సంబరాలు" చిన్నారులు కనుల పండుగ గా జరుపుకున్నారు. పాఠశాల చిన్నారులు విభిన్న ఆకృతులతో పువ్వులతో, ప్రదిమలను కాంతివంతంగా పేర్చి వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టి లో 100కు పైగా యువకుల చేరారు



**కరీంనగర్ జిల్లా బ్యూరో,హుజురాబాద్/నవంబర్11 (అక్షరం న్యూస్):** మండలంలోని సింగపూర్ గ్రామంలో వొడితల ప్రణవ్ స్వగృహంలో వీణవంక మండలం కల్లుపల్లి గ్రామం చెందిన సుమారు 100కు పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ మధుకర్, దుర్గం బిక్షపతి, మునిగాల రాజు, బండారి రమేష్, రాపర్తి రవి, నంది పాట సమ్మయ్య, నేతకాని సంఘం మండల ఉపాధ్యక్షులు బండారి రవి, పానుగంటి పరుశురాములు, పల్లె బుచ్చయ్య, కారుపాకల రాజయ్య, బండారి లక్ష్మయ్య, సజ్జనపు శ్రీనివాస్, దండవేణి పరుశురాములు పాటు సుమారు వందమంది పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. అలాగే ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన సుమారు 50 మంది పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## గల్లాను సన్మానించిన.... జనసేన పార్టి అభ్యర్థి



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** జనసేన బిజెపి సమన్వయ సమావేశం ఖమ్మం బిజెపి కార్యాలయంలో జరిగింది. ఎన్నికల ప్రచారం సభలు మరియు సమావేశాల ప్రణాళికలు గురించి , జనసేన నాయకుల పర్యటనలు , బీజేపీ నాయకుల పర్యటనలు , ఇంటింటి ప్రచారం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి మిరియాల రామకృష్ణ , బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , ఇంచార్జి త్రిలోక్ , రాష్ట్ర నాయకులు గంట్యాల విద్యాసాగర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ నాయక్ , జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సుధాకర్ , అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మెడబోయిన కార్తిక్ , ప్రధాన కార్యదర్శి యాసమనేని అజయ్ కుమార్ , పుల్లా రావు , రఘునాథపాలెం మండల అధ్యక్షులు శ్రవంత్ కన్నా , బీజేపీ నాయకులు అంకతి పాపారావు (3టౌన్) , శ్యామ్ (1 టౌన్) , గజ్జల శ్రీనివాస్ అర్బన్ ఉపాధ్యక్షులు , జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సతీష్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



**హన్మకొండ /ఎల్కతుర్తి/నవంబర్11(అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ తనయుడు వొడితల ఇంద్రనీల్ బాబు ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం రోజునా దండేపల్లి, విరనారాయణపూర్,వల్బపూర్, కోతులనడుమ సూరారం,గ్రామాలలో బూత్ కమిటీ అధ్యక్షులు, సమన్వయ,కమిటీ సభ్యులు,ముఖ్య కార్య కర్తలతో సమావేశామై ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడీతల సతీష్ కుమార్ ని భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బయ్యపు మనోహర్ రెడ్డి



**జ్యోతి నగర్ నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో బయ్యపు మనోహర్ రెడ్డి శనివారం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కేసోరాం సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు భయపు మనోహర్ రెడ్డి తన సొంత గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని మనోహర్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోనే ఉంటాం..

- తల్లాడ కాంగ్రెస్ మండల కమిటీ..
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తాం...

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ పార్టీ మారడం గురించి ఆయన 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో తొమ్మిది సార్లు అవకాశం ఇచ్చిన నాలుగు సార్లు మాత్రమే గెలిచి వివిధ పదవులు స్వీకరించి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా చేసి పార్టీ చివరి దశలో ఒకసారి టికెట్ ఇవ్వలేదని, తల్లి లాంటి పార్టీని విడిచి వేరే పార్టీలో చేరారు. నమ్ముకున్న కార్యకర్తలను అన్యాయం చేశారని ఆయన అన్నారు. తల్లాడ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వారి వెంటే ఉంటూ పార్టీ కట్టుబడి నీతిమంతుడు నిస్వార్థపరుడని ఉంటే ఈరోజు కార్యకర్తలు అందరిని అభిప్రాయాలు అడగకుండా ఒకరిద్దరు ఒపీనియన్ మాత్రమే తీసుకొని వారి స్వార్థం కోసం వెళ్లడానికి తీవ్రంగా ఖండిస్తున్నారు. చంద్రశేఖర్ వెంట తల్లాడ మండలంలోని ఏ ఒక్క కార్యకర్త కూడా బీఆర్ఎస్ లోకి చేరలేదు అందరూ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం ఎవరైతే సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అయి ఉన్నారో వారు గెలుపు కోసం పార్టీ కట్టుబడి ఉంటాం అంతేకానీ ఎవరి స్వార్థానికి మేం పార్టీ వదిలిపెట్టం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంత రెడ్డి, సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాలోతు హుస్సేన్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కటికి కిరణ్ కుమార్, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైరా మార్కెట్ చైర్మన్ దీవెల కృష్ణయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు, మువ్వా రోశయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు, పోనాటి పిచ్చయ్య, రావూరి ఇజ్రాయిల్, గుండ్ల వెంకటేశ్వర్లు, కాపా మహేష్, తాటి నరసింహారావు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం అభ్యర్థుల విజయనీకై కార్యకర్తలు సైనికులాగా పనిచేయాలి..




- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని.సుదర్శన్ పిలుపు.
- సీపీఎం ఖమ్మం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పిలుపు.

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్):** ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్, సీపీఎం అభ్యర్థుల విజయానికై కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని.సుదర్శన్ పిలుపునిచ్చారు. ఖమ్మం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో సీపీఎం ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విజయనీ కాంక్షిస్తూ సీపీఎం ఖమ్మం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ నీ గెలిపించాలని, కార్యకర్తలు బూత్ ల వారీగా సీపీఎం అభ్యర్థుల విజయానికై సైనికులలాగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతు ప్రజల పనిచేస్తు,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నమీకు అందుబాటులో సీపీఎం అభ్యర్థి ఉన్నడని తెలియజేశారు.ఖమ్మ%శీ%లో యర్ర.శ్రీకాంత్ గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశారని తెలిపారు. సీపీఎం అభ్యర్థులను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతా,కావున మీరందరూ ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, నాయకులు యర్రా. శ్రీనివాసరావు, యం.ఏ.జబ్బార్, యస్.నవీన్ రెడ్డి షేక్.మీరా, బొదపట్ల.సుదర్శన్, భూక్యా.శ్రీను, దొంగల. తిరుపతి రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి విద్యానికేతన్‌లో నేషనల్ ఎడ్యుకేషన్ డే




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్:** భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో నేషనల్ ఎడ్యుకేషన్ డే ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మన భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి విద్యా రంగానికి చేసిన గొప్ప సేవలకు గుర్తుగా ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు నేటి కాలం లో విద్యకి ఎంతో ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థులంతా తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న గొప్ప గొప్ప ఆశలను నెరవేర్చేలా అందరూ కష్టపడి చదువుకొని తమ తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు అందరూ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేలా తగు సూచనలు సలహాలు తీసుకుని ముందుకు సాగాలి అని అన్నారు అనంతరం విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా డాక్టర్ లాయర్ ఇంజనీర్ కలెక్టర్ ఆర్మీ సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ తదితర వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు విద్యా దినోత్సవ గొప్పదనాన్ని వివరిస్తూ విద్యార్థుల మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ నాసియా రమ్య శ్రీ స్రవంతి సునిత నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు

# భూపాలపల్లిలో కాంగ్రెస్ హవా...

**గౌడ కులస్తులందరూ గండ్ర సత్తన్న వెంటే.**

హన్మకొండ/పరకాల/ నవంబర్ 11, అక్షరం న్యూస్. శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన గౌడ సంఘం పాలకవర్గం అధ్యక్షులు తడుక శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి మార్క జితేందర్ , గ్రామ ఉపసర్పంచ్ గట్టు సుజాత రవి, పాలకవర్గ సభ్యులు తడుక తిరుపతి, తడుక శ్రీనివాస్, తడుక రవి, గట్టు అశోక్, ఐలి నరేందర్, రాపర్తి సమ్మయ్య తో పాటు గౌడ కులస్తులు సుమారుగా 200 మంది, శాయంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యురాలు వల్పదాసు శ్వేత వెంకటరమణ , గ్రామానికి చెందిన పాలకవర్గ సభ్యురాలు ఒంటేరు సునీత, కాంగ్రెస్ పార్టీలోకి రాగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలలోకి తీసుకెళ్లి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక



విధానాలను ఎండగడుతూకాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి , మండల నాయకులు తడక కుమారస్వామి, తిరుపతి , చిందం రవి, మారపల్లి బుజ్జన్న, బాసని శంకర్, వైనాల కుమారస్వామి , హైదర్, రాజిరెడ్డి, మామిడిపల్లి సాంబయ్య, రవిపాల్, కట్టయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, బక్కన్న, జగన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

**- లక్ష లాదిగా కదలి వెళ్దాం**
**- మాదిగ మాదిగ ఉపకులాల హక్కులను సాధించుకుందాం**
**- ఏంఆర్ పీఎస్ కొత్తగూడ గంగారం మండలాల ఇంచార్జ్, మీడుతపల్లి యాకయ్య మాదిగ**

**మహబూబాబాద్/కొత్తగూడ /నవంబర్ 11/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ, గంగారం మండలాల నుండి కొత్తగూడ మండల ఇంచార్జ్ మిడతపల్లి యాకయ్య మాదిగ,గంగారం మండల ఇంచార్జ్ తీగల ప్రేమ్ సాగర్ మాదిగ ఆధ్వర్యంలో హైదరా బాద్ లోమందకృష్ణ మాదిగ నిర్వహించిన విశ్వరూప మహా సభకు తరలి వెళ్లే క్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ కు పూలమాలతో నివాళు లర్పించి బయలుదేరిన మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు జిల్లా సీనియర్ నాయకుడు బాల్య శంకర్ మాదిగ, గంగా రం మండలం అధ్యక్షుడు ధార చిరంజీవి మాదిగ, టౌన్ అధ్య క్షుడు పెరిక ప్రసాద్ మాదిగ దార రామస్వా మి మాదిగ, నర్సయ్య, విజయ్, గూడెల్లి రవి,ప్రశాంత్,బిక్షపతి,విక్రమ్, బన్నీ,రాకేష్,భార్గవ్, యుగం ధర్,వినయ్, వానరాసి సమ్మ య్య, ఫస్ట్ టైం బిక్షపతి, ఉమేష్



శివ,రమేష్,తీగల ప్రిన్స్, మహిళా కమిటీ కొత్తగూడ ఉమ్మడి మండల ఇన్చార్జి తీగల సృజన, నాగలక్ష్మి, స్వరూప,రజిత, వర్షిని,ప్రసన్న, ఐశ్వర్యరాయ్,అన్విత,మంగ, లక్ష్మి తదితరులు పాల్గొని వెళ్లడం జరిగింది, వెలుబెల్లి, ఓటాయి, నుండి చింతా అనిల్, చింత కుమార్, రాంపురం, బత్తులపల్లి, కార్లయి, పోగుళ్ల పల్లి,ఈశ్వర గూడెం, ఎదుల్ల పల్లి, ఎంచగూడెం ఈ గ్రామాల నుండి నాయకులు బొజ్జ జంప య్య, ఈశ్వరయ్య, నవీన్, చిరంజీవి,సునీల్, సూరయ్య, రవి, కొమ్మాలు, ఎల్ల స్వామి, సూరయ్య,ప్రసాద్, గుండె శ్రీను, డేవిడ్ పాల్ పాస్టర్ తదిత రులు పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమ పాలనకు అడ్డుకట్ట వేస్తాం

- దాసరి ఉష



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) నవంబరు 11, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం రాములపల్లి గ్రామంలో శనివారం రోజు బి.ఎస్.పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు, బి.ఏస్.పీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మేనిఫెస్టో కంటే బి.ఏస్.పీ మేనిఫెస్టో ఎంతో గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా బి.ఏస్.పీ రాష్ట్ర అధ్యక్షులు రూపొందించారన్నారు. గత ప్రభుత్వాల పాలన కంటే భిన్నంగా అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేసి,ప్రజా సంక్షేమ పాలన అందిస్తామని అన్నారు.కదంబ పూర్ గ్రామం నుండి సయ్యద్ హుస్సేన్, ఎస్ కే సలీం, షేక్ బాబా, షేక్ హైదర్, తోపాటు పలువురు నాయకులు బి.ఏస్.పీ చేరగా దాసరి ఉష వారందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి.ఏస్.పీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల ఉపాధ్యక్షులు ఆషాడపు రాములు, కొల్లూరి నర్సయ్య, మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, మండల కార్యదర్శి క్యాధాసి రమేష్, కొండ రజిత, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం కేసీఆర్...!

**- వరద కాలువపై ఎత్తిపోతల పథకంతో మేడిపల్లి, భీమారం మండలాలను సస్యశ్యామలం చేస్తాం.**
**- గెలిచిన వెంటనే పెండింగ్ లో ఉన్న లింక్ రోడ్ల పూర్తికి కృషి చేస్తాను.**
**- అధికారంలోకి వచ్చిన 6నెలల్లోపు రెండు మండలాల్లోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం.**
**- ప్రజలను మోసం చేసే పార్టీ, మోసం చేసే నాయకులన్నా పార్టీ కాంగ్రెస్.**
**- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోయి గోసపడొద్దు.**
**- మేడిపల్లి, భీమారం మండలాల పర్యటనలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు వ్యాఖ్యలు.**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, నవంబర్ -11 (అక్షరం న్యూస్):**వరద కాలువపై ఎత్తిపోతల పథకంతో మేడిపల్లి, భీమారం మండలాలను సస్యశ్యామలం చేసి చూపిస్తామని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు హామీ ఇచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్నలతో కలిసి మేడిపల్లి, భీమారం మండలాల్లోని రంగాపూర్, కాచారం, విలయతాబాద్, వెంకట్రావుపేట్, రాగోజిపేట్, ఓడ్యాడ్, కమ్మరిపేట, భీమారం మండల కేంద్రం, గోవిందారం, పసునూర్, మోత్కురావుపేట, రాజలింగంపేట గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి చల్మెడ మాట్లాడారు. రైతుల శ్రేయస్సు కోరి, రైతు బంధు, రైతు భీమా ప్రవేశపెట్టిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని అన్నారు.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న తనను గెలిపిస్తే, గెలిచిన 6నెలల్లోపు లింక్ రోడ్ల సమస్యలతో పాటు పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు రెండు మండలాల్లోని అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**ఘన స్వాగతం పలికిన నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు**

ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడకు స్థానిక మహిళ సోదరీమణులు బతుకమ్మలతో, మంగళహారతులతో, టపాసుల మోతాలు డప్పు చప్పుళ్ళ మధ్య ఘన స్వాగతం పలికారు. వెంకట్రావుపేట గ్రామంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనందం ఆధ్వర్యంలో కర్రతో చేసిన రైతు నాగలిని బహుకరించారు. వెంకట్రావుపేట గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.